ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ:09-2-2026 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార పర్వం ఈ సాయంత్రం 5 గంటలకు ముగిసింది.

2. లోక్ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై దాడి చేయడం కోసం వ్యూహ రచన చేశారని వస్తున్న ఆరోపణలను కాంగ్రెస్ ఎంపీలు తీవ్రంగా ఖండించారు.

3. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఈ నెల 11న వేతనంతో కూడిన సెలవు ప్రకటించారు.

4. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.

---------------------

**CAMPAIGNING ENDS**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార పర్వం ఈ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. పోలింగ్ ముగియడానికి ముందు ఉండే 48 గంటల "నిశ్శబ్ద కాలం" ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. ఈ సమయంలో బహిరంగ సభలు నిర్వహించడం, ఊరేగింపుల్లో పాల్గొనడం చట్టరీత్యా నిషేధమని ఎన్నికల సంఘం తెలిపింది. ఎన్నికలకు సంబంధించిన అంశాలను ప్రసార మాధ్యమాలలో ప్రసారం చేయడాన్ని నిషేధించింది. సంగీత కచేరీలు, నాటక ప్రదర్శనలు, ఓటర్లను ఆకర్షించే ఉద్దేశంతో నిర్వహించే ఎలాంటి వినోద కార్యక్రమాల ద్వారా కూడా ప్రచారం నిర్వహించకూడదని తెలిపింది.

సామాజిక మాధ్యమం, మొబైల్ ఫోన్ల ద్వారా నిర్వహించే ప్రచారం కూడా ఈ చట్టపరమైన నిబంధనల పరిధిలోకి వస్తుందని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు.

**MSV**

-------------------------

**LS - WOMEN**

లోక్ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై దాడి చేయడం కోసం వ్యూహ రచన చేశారని వస్తున్న ఆరోపణలను కాంగ్రెస్ ఎంపీలు తీవ్రంగా ఖండించారు. మహిళా సభ్యులపై వచ్చిన ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని పేర్కొన్నారు. ఈ మేరకు తమపై వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ మహిళ ఎంపీలు లోక్ సభ స్పీకర్ కు లేఖ రాశారు. ఎనిమిది మంది ఎంపీల సస్పెన్షన్ తర్వాత, ప్రభుత్వం ప్రతిపక్షాల పార్లమెంటరీ హక్కులను అణచివేస్తోందని వారు ఆరోపించారు. తమ నిరసనలు శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయని, హింసకు తావులేదని వారు పేర్కొన్నారు.

**MSV**

-------------------------

**PANIIT Summit - 2026**

PANIIT సదస్సు - 2026 ను మార్చి 8వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించనున్నారు. ప్రధానమంత్రి ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా, వికసిత్ భారత్ కోసం చేస్తున్న సంస్కరణలకు చేయూత నిచ్చే లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు Paniit చైర్మన్ ప్రభాత కుమార్ తెలిపారు. ఈ రోజు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశాభివృద్ధికి ఈ సదస్సు దోహద పడుతుందని అన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, సిఆర్‌టి సంస్థలు, గ్లోబల్ ఐఐటి పూర్వ విద్యార్థులను, ఒకచోట చేర్చి సాంకేతికత ఆధారిత వృద్ధి జాతీయ అభివృద్ధి ప్రాధాన్యతలపై ఈ సదస్సులో చర్చలు జరుపుతారని అన్నారు. ఈ సదస్సులో 23 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి పూర్వ

విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, డొమైన్ నిపుణులతో సహా 500 మందికి పైగా పాల్గొంటారని ప్రభాత కుమార్ తెలిపారు.

**MSM**

----------------------

**ఎన్నికల ఏర్పాట్లు - నల్లగొండ**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు జరిగే అన్ని మున్సిపాలిటీ లలో ఈనెల 11వ తేదీన స్థానిక సెలవుదినంగా ప్రకటిస్తూ నల్గొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బడుగుల చంద్రశేఖర్ ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కై వినియోగించుకుంటున్న అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ ఈ నెల 10న కూడా సెలవు దినంగా ప్రకటిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

**పీటీసీ నల్లగొండ**

----------------------------

**ఎన్నికల ఏర్పాట్లు - పెద్దపల్లి**

ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వ్యాపార సంస్థలలో పని చేసే కార్మికులకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేసే ఉద్యోగులు సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష అన్నారు. ఈ నెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ జరిగే సమయంలో షిఫ్ట్ లో ఉన్న ఉద్యోగులకు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు సిబ్బందికి కూడా తప్పనిసరిగా వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.

**పెద్దపల్లి పీటీసీ**

------------------------------

**ఎన్నికల ఏర్పాట్లు - యాదాద్రి భువనగిరి**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ... పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, ప్రత్యేక వర్గాల ఓటర్లకు సౌకర్యాలు కల్పించాలని, కౌంటింగ్ కేంద్రాల్లో భద్రతా చర్యలు, సీసీ కెమెరాలు, బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

**పీటీసీ - యాదాద్రి భువనగిరి**

------------------------------

**పోస్టల్ బ్యాలెట్**

కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ కార్పొరేషన్, హుజురాబాద్, జమ్మికుంట చొప్పదండి మున్సిపల్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసారు.. చొప్పదండి మున్సిపల్ పోస్టల్ బ్యాలెట్ ఇంచార్జ్ పి.శ్రీధర్ మాట్లాడుతూ......

**బైట్ - శ్రీధర్**

**పీటీసీ – కరీంనగర్**

------------------------

**ఎన్నికల ఏర్పాట్లు - మెదక్**

మెదక్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పక్రియ సాఫీగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ ఎన్నికల అధికారులకు స్పష్టం చేశారు. జిల్లా ఎన్నికల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాలుగు మున్సిపాలిటీలలో ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో తగినన్ని కౌంటర్లు ఏర్పాటు చేసి మార్గనిర్దేశనం చేయాలన్నారు. ఆర్వోలు, జోనల్ అధికారులు ఎన్నికల వస్తూ సామాగ్రిని పరిశీలించి, పోలీస్ సంబంధిత ఎస్కార్ట్ వాహనంతో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

**మెదక్ - పీటీసీ**

---------------------------

**ఎన్నికల ఏర్పాట్లు - ఆసిఫాబాద్**

ఆసిఫాబాద్ జిల్లాలో ఎల్లుండి జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె.హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డులకు 28 పోలింగ్ కేంద్రాలను కాగజ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో 30 వార్డులకు 85 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ నితిక పంత్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 712 మంది సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. ఈ సాయంత్రం నుండి ఈ నెల 13 సాయంత్రం వరకు పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బిఎన్ఎస్ఎస్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన అసాంఘిక సంఘటనలు జరిగిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

**ఆసిఫాబాద్ - పీటీసీ**

-----------------------------

**ఎన్నికల ఏర్పాట్లు - సంగారెడ్డి**

ఎన్నికలలో అత్యంత కీలకమైన ఓటింగ్ అంశాన్ని మైక్రో అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించాలని సంగారెడ్డి జిల్లా జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్ సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల విధులు సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల పరిశీలకులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లు పరిశీలకులుగా మాత్రమే వ్యవహరించాలని, ఓటింగ్, కౌంటింగ్ రోజుల్లో పూర్తిస్థాయి ప్రక్రియను గమనించి, నివేదికలను లిఖితపూర్వకంగా సమర్పించాల్సి ఉంటుందన్నారు.

**పీటీసీ – సంగారెడ్డి**

--------------------------------

**ఈ-కేవైసీ మోసాలు**

ఈ-కేవైసీ మోసాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. 'సురక్షిత బ్యాంకింగ్‌కు మీ మొదటి అడుగు – కేవైసీ' అనే ఇతివృత్తంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-RBI ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు–2026 పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని ప్రజలందరూ సీకేవైసీ, రీ–కేవైసీని సకాలంలో అప్‌డేట్ చేసుకోవాలని, నిద్రాణమైన ఖాతాలను పునరుద్ధరించుకోవాలని, అలాగే కేవైసీ సంబంధిత సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

**పీటీసీ - కామారెడ్డి**

--------------------------

**PJTAU**

హైదరాబాద్లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం లో 56, 57, 58 బ్యాచుల విద్యార్థులకు స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ ఆల్దస్ జానయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో 2 వేల 744 మంది విద్యార్థులు డిగ్రీలు అందుకోగా వారిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 96 మంది విద్యార్థులను బంగారు పతకాలతో సత్కరించారు. వ్యవసాయం, పోషణకు చెందిన టాటా కార్నెల్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రభు ఎల్ పింగళి ముఖ్య అతిథిగా హాజరై దేశ ఆహార వ్యవస్థ పరిణామం గురించి వివరించారు. హరిత విప్లవం ఆకలి సమస్యను విజయవంతంగా పరిష్కరించిందని, దేశం ఇప్పుడు ఆహార భద్రత నుండి పోషకాహార భద్రత వైపు మళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పోషకాల లోపం, ఊబకాయం వంటి సమస్యలను

ఎదుర్కోవడానికి కేవలం వరి, గోధుమలకే పరిమితం కాకుండా.. రైతులు చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు వంటి వైవిధ్య భరితమైన పంటలు సాగు చేయాలని అన్నారు.

**PTC – HYD**

--------------------------

**TASK**

సంగారెడ్డిలో తెలంగాణ రాష్ట్ర నైపుణ్యాలు , జ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈ–వ్యర్థాల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా TASK రిసోర్స్ పర్సన్ హేమంత్ మాట్లాడుతూ, వినియోగంలోకి వచ్చిన మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను నిర్లక్ష్యంగా పారవేయడం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయన్నారు.

**పీటీసీ - సంగారెడ్డి**

------------------------

**VINTAGE RALLY**

న్యూఢిల్లీలో జరిగిన 59వ 'స్టేట్స్‌మన్ వింటేజ్ అండ్ క్లాసిక్ కార్ ర్యాలీ'లో దక్షిణ మధ్య రైల్వేకు చెందిన 111 ఏళ్ల నాటి పురాతన 'జాన్ మోరిస్ ఫైర్ ఇంజిన్' రెండు ప్రతిష్టాత్మక ట్రోఫీలను కైవసం చేసుకుంది.

**MSV**

-------------------------------



**PM-PACKAGE:** Prime Minister Narendar Modi announces Special Economic Package of 175 million dollars for Seychelles. Prime Minister Narendra Modi today announced a Special Economic Package of 175 million dollars for the

Seychelles. Addressing the Joint Press Meet after meeting the President of the Seychelles, Dr Patrick Herminie in New Delhi, Modi said that this package will support Social Housing, E-Mobility, Vocational Training, Health, Defence, and Maritime Security. India and Seychelles have also signed 7 Memoranda of Understanding (MoUs) across various sectors including Health, Meteorology, Electronics and Information Technology and Good Governance.The agreements include technical and scientific collaboration between the India Meteorological Department and the Seychelles Meteorological Authority. On the occasion, Mr Modi said that India and Seychelles are connected not just by geography but by history, trust and shared vision for the future. NSD 13

**NAXALITES:** Union Home Minister Amit Shah has appealed to the remaining active Naxalites to lay down their arms, surrender, and return to the mainstream of society. He said that the government would ensure their rehabilitation with full dignity. Addressing the closing ceremony of the Bastar Pandum Festival at Jagdalpur, the divisional headquarters of Bastar in Chhattisgarh today, the Union Home Minister warned that those Naxalites who continue with armed struggle will not be spared, and weapons will be met with weapons. He said that the government's fight is aimed at ensuring the security of tribal communities. Shah said that Maoism has not benefited anyone anywhere in the world and has only spread destruction. Appreciating the culture and art of Bastar, the Union Home Minister said that the culture of Bastar is an ornament of Indian culture. He added that the identity of Bastar lies not in gunpowder, but in its rich culture and heritage. NSD 12

**PEDDAPALLI:** Peddapalli District Election Officer Koya Sreeharsha has announced a mandatory paid holiday on February 11 for all employees and workers in Peddapalli, Sultanabad, Manthani, and Ramagundam Municipal Corporation limits to facilitate voting. The directive covers commercial shops, business establishments, and both public and private sector organizations. Polling will occur from 7:00 A.M. to 5:00 P.M., and shift employees must also receive paid time off. Under the Telangana Shops and Establishments Act, 1988,

employers must close operations or grant leave; failure to comply will result in legal action. PTC/PP 9



**YADADRI:** Yadadri Bhuvanagiri District Collector Hanumantha Rao has directed officials to make robust arrangements to ensure the municipal election polling and counting processes are conducted transparently and peacefully. During a meeting held at the District Collectorate, he emphasized the necessity of providing essential infrastructure at polling stations, with a specific focus on facilities for special category voters. The Collector instructed that counting centers be equipped with stringent security measures, including the installation of CCTV cameras and barricades. He urged all officials to discharge their duties with a high sense of responsibility and to strictly adhere to the Election Commission's rules and regulations. PTC/YB 9

**ELECTION OFFICER:** Medak District Election Officer and Collector Rahul Raj has directed officials to ensure the smooth conduct of the municipal election process during a recent teleconference. He instructed that a sufficient number of counters be established at distribution centers across four municipalities to provide clear guidance to election personnel. The Collector emphasized that Returning Officers and Zonal Officers must thoroughly inspect all election materials before departing for polling stations, accompanied by the required police escort vehicles. Additionally, municipal authorities have been tasked with providing all necessary facilities for polling staff at their respective stations. Rahul Raj further underscored the importance of strict adherence to Election Commission guidelines, specifically regarding the accurate completion of all required documentation at the polling centers. PTC/MDK 11

**PJTAU:** Professor Jayashankar Telangana State Agricultural University (PJTAU) in Hyderabad today hosted a joint convocation for its 56th, 57th, and 58th batches, presided over by Vice-Chancellor Aldas Janaiah. During the ceremony, a total of 2,744 students received their degrees, while 96 outstanding graduates were honored with gold medals for their academic excellence.Professor Prabhu L. Pingali, Director

of the Tata-Cornell Institute for Agriculture and Nutrition, attended as the chief guest and analyzed the evolution of India's food systems. He highlighted that while the Green Revolution successfully addressed hunger, the nation must now transition from food security to nutritional security. He emphasized the need to diversify crops beyond rice and wheat to include millets, pulses, and vegetables to combat issues like hidden hunger and obesity. PTC/HYD 11

-



**CAMPAIGNING ENDS:** The Telangana State Election Commission has officially called for the cessation of all electioneering activities for the Urban Local Body elections as of 5:00 P.M. today. A "silent period" is now in effect for the forty-eight hours preceding the conclusion of the polls. During this window, the law prohibits any person from convening or attending public meetings and processions related to the election. The mandate further restricts the public display of election matter through television, cinematography, or similar apparatus. Prohibitions also extend to more creative forms of propagation, such as musical concerts, theatrical performances, or any entertainment designed to attract the public for campaigning purposes. Election authorities have specifically noted that the use of social media and mobile phones for campaigning falls under these legal restrictions. MSV 11

**E-WASTE :** A seminar on E-Waste management was recently held at Government Degree College (A), Sangareddy, organized by the Telangana Academy for Skill and Knowledge (TASK). During the session, TASK resource person S. Hemanth highlighted the critical role youth play in environmental preservation. He explained that the improper disposal of electronic devices like mobile phones and computers leads to severe health risks and environmental degradation, as toxic substances

contaminate soil, water, and air. Principal Dr. M. Praveena emphasized the necessity of balancing technological advancement with ecological safety through scientific recycling. PTC/SR 8

**VINTAGE RALLY:** The 111-year-old John Morris Fire Engine, maintained by South Central Railway's Lallaguda Workshop, secured two prestigious trophies at the 59th Statesman Vintage & Classic Car Rally in New Delhi. This 1914 heritage vehicle, originally used by the Nizam State Railway, won the Indian Oil Heritage Preservation and British Heritage Preservation trophies. Chairman Satish Kumar praised the team's exceptional maintenance, announcing a cash award to honor the world's only vehicle featuring original solid tyres. MSV 7



**ELECTION REVIEW:** Asifabad District Collector K. Haritha and SP Nitika Pant recently inspected the distribution and counting centers at the Social Welfare Residential School ahead of the upcoming municipal elections. The Collector confirmed the establishment of 28 polling stations for Asifabad's 20 wards and 85 stations for Kagaznagar's 30 wards. To ensure a peaceful process, SP Nitika Pant deployed 712 personnel and enforced Section 163 of the BNSS near polling areas until February 13. Officials have finalized all security arrangements and urged the public to report any suspicious activities to ensure the smooth conduct of the polls.PTC/KAF

**T20 CRICKET:** In the ICC Men's T20 World Cup, Scotland defeated Italy by 73 runs in a Group C clash at Eden Gardens, Kolkata. Chasing a target of 208 runs set by Scotland, Italy were bowled out for 134 in 16.4 overs. Put in to bat, Scotland

scored 207 runs for the loss of four wickets in their stipulated 20 overs. George Munsey was the top scorer for Scotland smashing 84 runs off 54 deliveries. Michael Leask was named player of the match for his quickfire 22 runs off just five deliveries and an impressive bowling performance, taking four wickets. Meanwhile, the Group B clash between Zimbabwe and Oman is underway at the Sinhalese sports club in Colombo. Zimbabwe have won the toss and opted to bowl first. In the third match of the day, South Africa will take on Canada in a Group D encounter at the Narendra Modi Stadium in Ahmedabad at 7 PM. NSD

**PPC:** Prime Minister Narendra Modi interacted with students during the 9th edition of popular interactive programme Pariksha Pe Charcha. In the 2nd video episode released today, the Prime Minister was seen addressing on how to overcome stress and anxiety during exams and also inspired students to look beyond exams, focus on life skills, sports, creativity, and self-growth. During the interaction, Modi encouraged students to begin their entrepreneurial journey with small start-ups, saying big ideas often grow from modest beginnings. He advised students to reach out to industry professionals to understand how real-world systems function and to gain practical exposure beyond textbooks. NSD 9(URDU)



**FINANCIAL LITERACY:** Kamareddy Collector Ashish Sangwan launched the Reserve Bank of India’s Financial Literacy Week 2026 poster, emphasizing "Safe Banking through KYC." He urged citizens to update CKYC and Re-KYC records promptly and reactivate dormant accounts to prevent cyber fraud. Running from February 9 to 13, the initiative includes the "One Bank Branch – One Gram Sabha" program to educate the public. PTC/KMR

**LS-WOMEN:** Congress MPs have strongly refuted allegations of planning an attack on the Prime Minister in the Lok Sabha, describing such claims against women members as entirely baseless. The Women MPs have written a letter to Lok Sabha Speaker condemning allegations against them. The MPs accused the government of suppressing the parliamentary rights of the opposition following the suspension of eight MPs. They maintained that their protests were conducted peacefully and democratically, with no intent toward violence. MSV 7

**HEADLINES**

1. Special Economic Package of 175 million dollars for Seychelles, announces Prime Minister Narendar Modi .
2. Union Home Minister Amit Shah appeals to the remaining Naxalites to surrender and return to the mainstream.
3. Municipal Election Campaign ends in Telangana voting on 11th February.
4. Paid holiday declared on polling day, failure to comply will result in legal action, says officials.

**ORDER**

PM PACKAGE – NAXALITIES – PPC – LS WOMEN - FINANCIAL LITERACY

**BREAK**

CAMPAIGN ENDS – PEDDAPALLI – YADADRI – ELECTION OFFICER - ELECTION REVIEW – PJTAU- E WASTE - – T20 CRICKET – OTHER ITEMS IF ANY….